INDIA NEWS COMMUNICATIONS

| PUBLICATION | EDITION | DATE |
|---|---|---|
| Vishaldhara | Hyderabad | 17/04/2017 |


# మరింత పటిష్ఠం ఇంటర్‌లాక్ స్టీల్

విశాలాంధ్ర బ్యూరో–హైదరాబాద్: సాధారణ స్టీల్ ఉక్కుతో పోలిస్తే ఇంటర్‌లాక్ స్టీల్ రెండున్నర రెట్లు అధిక శక్తివంతమైందని కామధేను లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ వెల్లడించారు. ఇంటర్‌లాక్ స్టీల్‌ను తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ స్టీల్ ధర టన్ను రూ.45 వేలు ఉంటుందని, సాధారణ స్టీలుతో పోలిస్తే కేవలం రూ.2 వేలు మాత్రమే అధికమన్నారు. నాణ్యత పరంగా చూస్తే అధిక శక్తివంత మైందన్నారు. నిర్మాణాల్లో ప్రస్తుతం ఇంటర్‌లాక్ స్టీల్ వినియోగం భారీగా పెరుగుతోందన్నారు. నిర్మాణ రంగంలో ఉపయోగించే స్టీలు ఉత్పత్తులను కామధేను గ్రూప్ తయారు చేస్తోంది.

గత ఆర్థిక సంవత్సరంలో రూ.8 వేల కోట్లు టర్నోవర్‌ను సాధించిన ఈ సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో రూ.12 వేల కోట్ల వ్యాపారాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా 60కు పైగా ఫ్రాంచైజీ ప్లాంట్లలో తమ ఇంటర్‌లాక్ స్టీల్, సాధారణ స్టీల్ ఉత్పత్తులు తయారవుతున్నాయన్నారు. ప్రస్తుతం 45 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని తమ సంస్థ కలిగివుందని, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ 300 మంది డీలర్లు ఉన్నారన్నారు.